10 పేజీలు అణా : ప్రారంభం 1930 R. No. M. 3152.

# జమీన్ రైతు

"Zamin Ryot" Nellore.
*(A National Kisan Weekly)*

సంపాదకుడు:
నెల్లూరు వెంకట్రామానాయుడు.

| సంపుటం 18 | శుక్రవారము : నెల్లూరు : 27—2—42 | సంచిక 9 |
|---|---|---|



# ఆంధ్రాయుర్వేద పరిషత్తు

బెజవాడలో శ్రీమాన్ ఏటూరు శ్రీనివాసాచార్యులవారి అధ్యక్షతక్రింద దిగ్విజయముగా జరిగెను.

పైపరిషత్తుయొక్క 12 వ వార్షికసమావేశం నెల్లూరు వాస్తవ్యులు ఆయుర్వేదభూషణ, భిషగ్వర, పండిత, ధారాతీర్థ, శ్రీమాన్ ఏటూరు శ్రీనివాసాచార్యులు, (రోగనిదానాకర వ్యాఖ్యాన రచయిత) ఏ. ఎం, ఏ, పి గారి అధ్యక్షతను ఫిబ్రవరి 17, 18 తేదులయందు బెజవాడలో విజయవంతంగా జరిగెను.

పలుప్రాంతములనుండి ఆయుర్వేదపండితులు, కవులు, మున్నగు విద్వాంసులంతా సభనలంకరించిరి. 17 తేది ఉ॥ అధ్యక్షులవారిని ఉత్సవంతో సభామంటపమునకు కొనివచ్చిరి. మహాసభ ఉ 8½ గం॥కు ధన్వంతరిప్రార్థనతో ఉపక్రమింపబడెను.

సభా ప్రారంభోత్సవమును హైదరాబాదు వాస్తవ్యులు పండిత వేదాల తిరుమల వెంకటరామానుజస్వామి గారిచే గావింపబడినవెనుక అధ్యక్షులు తమ ఉపన్యాసమును గావించిరి.

పిమ్మట కార్యదర్శి ముందుకార్యక్రమమును శ్రుతపరిచెను.

తిరిగీ మధ్యాహ్నం 2 గం॥కు సభ ప్రారంభింపబడెను. ఇందు పంచకర్మలు, త్రిదోషములు అను శాస్త్రవిషయములు చర్చింపబడెను. ఇందు అనేకమంది పెద్దలు పాల్గొనిరి. సా॥ శ్రీ అవధాని గారు రిను పీఠములోని "ఆయుర్వేద తంత్ర స్వతంత్రకాళము" గూర్చి ఉపన్యసించిరి. వృద్ధిక్రియమున సంపూర్ణ పాండిత్యముగ వారికి తమ విద్యాపీఠమునుండు యేటా నాటకపదహార్లు బహుమతు లొసంగబడుచునిరి. ఇది 17 తేదినాటి కార్యక్రమం.

ఇక 18 వ తేదిః- ఉదయం తొమిమిదికి సభ. ఇందు వైద్యుల అనుభవములు, చికిత్సల, ద్రవ్యముల, గూర్చి చర్చలు, విమర్శలుసాగెను.

మధ్యాహ్నోపరి ప్రభుత్వంచే పరిపత్తున కొనబడిన అమాత్యప్రదేశమందు వదాన్యశేఖరు లను, విశ్వదాతయునగు, చుండూరు వెంకటరెడ్డి బి. ఏ. (వైశ్యులు) గారిచే ఓషధీప్రస్థాన ప్రారంభోత్సవం, శరపుంఖ్యాపధీ స్థాపనముజరుపబడెను. ఆసందర్భములో రెడ్డిగారు తాము ఇచ్చుట 1½ లక్షలు ఖర్చింది శిశు పోషణాలయమును, ప్రసూతి గృహమును, ఆయుర్వేద చికిత్సా పద్ధతులపై స్థాపింపనున్నామని వాగ్దానిచ్చిరి. శ్రీ లక్ష్మీపతి గారు ధన్వంతరి పతాకను ప్రతిష్టించిరి. శ్రీ వెంకటరెడ్డిగారి ఔదార్యమునకు పెద్ద లందరు ఆశీర్వాదము వర్షించిరి. అధ్యక్షులు శ్రీనివాసాచార్యులవారు రెడ్డిగారు స్థాపింపబోవు ప్రసూతిశాల, శిశు చికిత్సా శాలకు అనుబంధముగా ఆయుర్వేద విధానమున ధాత్రీశిక్షణము, ప్రసూతితంత్రము, కౌమారభృత్యమును స్త్రీలకు నేర్పుటకై ప్రత్యేక శాఖను నెలకొల్పుట అవసరమని సలహానిచ్చిరి. దాత వెంకటరెడ్డిగారును ఆ సలహాల శిరసావహించిరి.

3 గం॥కు తిరిగీ సభాప్రారంభం. గత సంవత్సరము ప్రథమలైన విద్యార్థులకు పట్టము లొసంగబడిన వెనుక ప్రధాన కార్యదర్శి గారిచే గతవార్షిక నివేదిక చదువబడినపిమ్మట కొన్నితీర్మానములు సభవారిచే అంగీకరింపబడెను.

(తీర్మానాలు ముందు ప్రకటింపబడును).

—వి. వి.



శ్రీమాన్ ఏటూరు శ్రీనివాసాచార్యులు

# విను - వినకపో

ఉదయమున నేతేవి అరటియాకుమీద మంచు బిందువులను కాళ్ళ పగుళ్లకు గాని, పెదవుల పగుళ్ళకు గాని పూసిన నయిపోవును.

★

పడిశము తీవ్రముగా చేసినప్పుడు ముక్కులలో రెండుబొట్లు ఆముదము వేసుకొని శ్వాస బాగుగా పీల్చిన పడిశము హరించును.

★

పంచదారకంటె బెల్లమువాడుట శ్రేష్టము.

★

నువ్వులనూనె పళ్లెరములో పోసి ఎండలో బాగుగా కాచి పిల్లల శరీరమునకుమర్దించిన ఎముకలకు గట్టితనమువచ్చుటేకాక తొంటికాళ్లు, వంకర చేతులు, దొడ్డికాళ్లు నశించును.

★

తేలుకుట్టిన వెంటనే ఆకుట్టినచోట అమ్మోనియా (నవాసారము, సున్నము కలపగా) ద్రావకమునుగాని, సారాయినిగాని, నీరుల్లిపాయ రసమునుగాని రాచిన విషము హరించును.

★

తమలపాకుపైని పిల్లలకువచ్చు కర్ణాపిశాచము వ్యాధికి పూసిన ఆవ్యాధి త్వరలో హరించును.

—పాటూరు రాధాకృష్ణ.

## స్థానికసంఘాలకు ఎన్నికలు వాయిదా

జిల్లాబోర్డులు, మునిసిపాలిటీలు, కార్పొరేషనుల యెన్నికలు యుద్ధపరిస్థితులవల్ల మరొక ఆరు నెలలవరకూ జరుగవని మద్రాసు గవర్నమెంటువారు ప్రకటించారు.

## కాగితముల ధరలు నిర్ణయించారు

మద్రాసు రాజధానిలో కాగితపు రీములుగానీ, క్వయరులుగానీ, యేధరలకు అమ్మవలెనో నిర్ణయిస్తూ గవర్నమెంటువారు ప్రకటించారు. 20 రీములకుపైన స్టాకువుంచుకొనే వ్యాపారస్తులు ప్రతినెల 1,15 తేదులలో తమవద్దగల నిల్వ జాబితా కలెక్టరు గారికి తెలుపవలెను. గవర్నమెంటు నిర్ణయించిన ధరలకు మించి ఎవరైనా అమ్మినట్లయితే, 3 సం॥ శిక్షగానీ, జుల్మానాగానీ, రెండూగానీ విధింపబడును.

# రాగం

రాయే నా ముద్దుగుమ్మ
మిఠారి
రాయే బంగారు బొమ్మ
సోను సొంపులు దీర్చి
సేలో పూలను సుట్టి
రాయే నా ముద్దుగుమ్మ

సుక్కలు నూనేటి యేల,
సెంద్రుడు నవ్వేటి యేల,
కలిసి, యెన్నెలలోన,
సిలిపి,
పదముల పాడ్త
రాయే నా ముద్దుగుమ్మ.

మెరుపులు మెరిసేసోట
ఉరుములు వురిమేసోట
ఏసి, యెన్నెల పారుపు
ఓమ్మ,
గుండముకాని
రాయే నా ముద్దుగుమ్మ

పిలిసే పెదవుల్లోన
కలిసే గుండెల్లోన
పెరిసే మోముల మున్లో
మరిసి,
నిద్దరపోదం,
రాయే నా ముద్దుగుమ్మ
రాయే నా ముద్దుగుమ్మ
మిఠారి
రాయే బంగారు బొమ్మ

—ధరణికోట శ్రీరాం

## కలెక్టరు ప్రకటన

మదరాసు టెక్నికల్ రిక్రూటింగు ఆఫీసు యిలాకా కెప్టన్ సి. హెచ్. డి. లివరాహార్డు దొరగారు నెల్లూరులో తే 27.2.42 ది మొదలు 2.3.42 వరకున్ను, ఆత్మకూరులో 28.2.42 తేదిన మఖాము చేయుదురు. వారు ఈజిల్లాలో అన్నితరగతుల టెక్నిషియనులను తీసికొనిపోవుదున్నారు. ముఖ్యముగ వడ్రంగి, కమ్మరి, శాపి, యింజను డ్రైవర్లు, మెకానిక్కులు, పెయింటర్లు, తోలుకుట్టుపనివారు, వగయిరా యితర టెక్నికలు పనులు తెలిసినవారిని సెలక్టు చేయుదురు. వారివృత్తి ననుసరించి నెలకు రు 29 మొదలు 48 ల వరకు జీతమునిచ్చి ఉచితముగా భోజనము, గుడ్డలు బసనిచ్చెదరు. పీరుగాక సుమారుగా నెలకు రు 45 లు మొదలు 95 ల వరకు జీతములుగల నవుకరులనుకూడ సెలక్టు చేయబోవుచున్నారు. సదరు నవుకరులలో ప్రవేశింపగోరువారు పై సమూదుపరిచిన మఖాములలో వారికి అర్జీలను దాఖలుచేసికొన వచ్చును.

బి. డబ్ల్యు. డే,
నెల్లూరు, కలెక్టరు.


నమ్మకమయిన నగలవర్తకులు

**గుండాల పేరారెడ్డి**

చిన్నబజారు - నెల్లూరు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. తెలిపి ఆర్డరుయిస్తే వెంటనే చేసి యివ్వబడును.



కొనేటప్పుడు ట్రేడు మార్కు గమనింపుడు

**జామూ ఆయిల్**

వివిధరకముల నొప్పులకును, బాధలకును.

అన్నిచోట్ల అమ్మబడును.

అమర్‌చెంద్, శోభాచెంద్ P.T. మదరాసు.



ఉత్సాహ ఉల్లాసములతో



జీవితానంద డోలికల నూగులాడ

**లోధ్ర**

స్త్రీల గర్భాశయరోగ నివారిణి

కేసరికుటీరం లిమిటెడ్, రాయపేట, మద్రాసు.

తెలుగుజిల్లాలకు ఏజెంట్లు: సీతారాం జనరల్ స్టోర్సు, బెజవాడ.




*CHIEF DISTRIBUTORS:*
SARASWATHI TAKLKIES LTD.,
**Bezwada & Bangalore City.**

FOR MADRAS, TAMILNAD, BURMA & OTHER OVERSEAS:
South India Pictures, Madras.

# రైతులు

—●—

## కాళహస్తి తాలూకాలో ధాన్యంధరలకంట్రోలు

క్షామబాధకూ, శిస్తులబాధకూ, ముగబాధకూ, జమీందార్లఅనాదరణకూ, ధరలతక్కువకూ రైతు ఇప్పటికే క్రుంగిపోతున్నాడు. రైతుకు కావలసిన సమస్త వస్తువులకు రాలు మితిమీరిన ధరలకు కొంటూ, రైతుపండించిన ధాన్యాన్నిమాత్రం కంట్రోలు చెయ్యడం అక్రమం. కంట్రోలు చెయ్యతలచుకుంటే ముందుగా (1) రైతుకు కావలసిన సమస్త సామగ్రిని చవుకగా ఇచ్చుటకు గవర్నమెంటు ఏర్పాటుచెయ్యాలి. (2) శిస్తులు సగానికిసగం తగ్గించాలి, జమీందారీలలోకూడా సర్కారుతో పాటుగా తగ్గించాలి. (3) బకాయీలన్నీ పోవాలి, (4) రైతుఋణం సగానికిసగం తగ్గించాలి. ఈలాంటి సౌకర్యాలుచేసి ధాన్యాన్ని కంట్రోలు చెయ్యడం ధర్మం.

—మునగాల వెంగయ్యశెట్టి.

★

కాళహస్తి తాలూకాలో రైతుసంఘాలు నిద్రపోతూన్నవని కంప్లైయింట్లు. జిల్లారైతుసంఘం వారు ప్రచారకులు మొదలు పెడచెవిని పెడుతున్నారా?

★

కాళహస్తి తాలూకా డిప్టీ తాహసీల్దారు వారు శిస్తులవిషయం వసూలులో చిరకాలాచారాలు వదలిపెట్టి, జబర్దస్తీ, జులుములు ప్రారంభించారని రైతులు అంటున్నారు. దేశ, కాల, పరిస్థితులను అధికారులు గమనించక పోవడం దురదృష్టం.

★

### కావలిరైతుసభ మార్చి 10 తేదీ

కావలితాలూకా రైతుసంఘ కార్యవర్గంవారు 18 తేదీన సమావేశమై మార్చి 10 తేదీన జలదంకిలో తాలూకా రైతుమహాసభ జరుపవలసినట్లు నిర్ణయించిరి. వంజేరు వరదారెడ్డి, అల్లంపాటి రామచంద్రారెడ్డిగార్లు కన్వీనర్లుగా నియమింపబడిరి.

★

నంద్యాలతాలూకా భీమవరంలో రైతుకష్టాలను గురించి చేగిరెడ్డి బాలిరెడ్డి, కందుల ఓబులరెడ్డి, జి. రామిరెడ్డిగారలు మహాసభలో ఉపన్యసించిరి.

★

బళ్లారిజిల్లా వ్యవసాయ ప్రదర్శనము తే 28-2-43 దినంది 4-3-43 వరకు రంగనాయకులపేటలో శ్రీ కె. వి. రాఘవాచార్యులవారి సృహమున జరుపబడును. ఆరోగ్యము, పశువైద్య, పరపతి, పరిశ్రమలు శాఖలు ప్రదర్శింతురు.

జమీన్ రైతు పత్రిక

సంవత్సరం చందా రు 4-0-0

అర్ధ సంవత్సరానికి 2-4-0




N. B. Exhibitors in Andhra Dts., Ceded Dts., & Nizam's Dominions will please correspond with our SubDistributors, CHAMRIA TALKIE DISTRIBUTORS, Madras. Bezwada & Secunderabad.

సుమంగలి, వందేమాతరాల నిర్మించి కళారాధకుల పొగడ్తలనందిన

వాహినీవారి:

# దేవత

ప్రారంభం

**26-2-942**

నుండి

నెల్లూరు నందు

వినాయకహాలులో

: శ్రీమూర్తులు :

డైరక్టరు:-

బి. యన్. రెడ్డి.

ఫొటోగ్రఫి:-

రామనాథ్.

సౌండ్:-

శేఖర్.

కవి:

సముద్రాల



దినానికి 3 ఆటలు

పగలు గం॥ 3-0, సాయంత్రం గం॥ 6-45, రాత్రి గం॥ 9-45 లకు.

నటీనటులు.

నాగయ్య
లింగమూర్తి
నారాయణరావు
సుబ్బారావు
గౌరీపతిశాస్త్రి
కెండుచింతల

కుమారి
సూర్యకుమారి
రాజరత్నం
పార్వతీబాయి
శేషమాంబ
మున్నగు

కథలోజిగి—
సంగీతంలో మధురిమ—
కవితలోలాలిత్యము—
నటనలో కౌశలము—
ఇందుచూడగలరు

వాహిని పిక్చర్సు
43 ఆచారప్పవీధి :: మద్రాసు.

Printer, Publisher, and Editor: N. V. Rama Naidu, Zamin Ryot Power Press, 168 Dandavari St, Nellore